## ఏపీకి మద్యం టెండర్ల ద్వారా రూ. వెయ్యి కోట్లు ఆదాయం : ఎంకె మీనా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మద్యం దుకాణాలకు పిలిచిన దరఖాస్తుల ద్వారా బుధవారం సాయంత్రం వరకు 50 వేలకు పైగా దరఖాస్తుల వచ్చాయని ఆబ్కారీశాఖ ముఖ్యకార్యదర్శి ఎంకె మీనా వెల్లడించారు. దీని వల్ల నాన్ రిఫండబుల్ రుసుముల రూపంలో ప్రభుత్వానికి రూ. వెయ్యి కోట్ల ఆదాయం సమకూరిందని వివరించారు. మద్యం దుకాణాల లైసెన్సులకు దరఖాస్తుల స్వీకరణ గడువు నేటితో ముగియగా దానిని ఈనెల 11 వరకు పొడిగించామన్నారు. 14వ తేదీన కలెక్టర్ల పర్యవేక్షణలో మద్యం షాపులకు లాటరీ తీస్తారని వెల్లడించారు. ఈనెల 16 నుంచి ప్రైవేట్ మద్యం దుకాణాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 10-10-2024 సంపుటి : 06 సంచిక : 14 పేజీలు : 8 వెల : రూ 3-00


# దుర్గమ్మను దర్శించుకున్న చంద్రబాబు దంపతులు

**అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం**
**నదుల అనుసంధానం త్వరగా పూర్తి కావాలి**
**కృష్ణాకు ఎప్పుడూ లేని విధంగా వరదలు**
**అమ్మవారే కాపాడాలని మొక్కుకున్నా**







విజయవాడ,అక్టోబర్ 9 : రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం సతీసమేతంగా దుర్గమ్మకు సీఎం పట్టువస్త్రాలు సమర్పించారు. భువనేశ్వరి, లోకేశ్ దంపతులు కూడా పాల్గొన్నారు. ఎప్పుడూ ఊహించని విధంగా కృష్ణానదికి వరద వచ్చిందన్నారు. త్వరలోనే కృష్ణ, పోలవరం, నదుల అనుసంధానం ఉంటుందని.. అమ్మ దయ వలన త్వరలో పూర్తి చేయాలని దుర్గమ్మను కోరినట్లు చెప్పారు. మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారి దర్శనానికి వచ్చిన ప్రతి భక్తులకు లడ్డు ప్రసాదం ఉచితంగా ఇస్తున్నామని ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడువెల్లడించారు. అమ్మ వారి దర్శనానంతరం సీఎం మీడియాతో మాట్లాడుతూ.. అమ్మ వారి జన్మనక్షత్రం ఈ రోజు అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు.

# జగన్ రాష్ట్రానికి పట్టిన అతిపెద్ద అరిష్టం

**అసభ్య పదజాలానికి మారు పేరుగా వైసీపీ**
**వరదలొస్తే పదిరోజులు బురదల్లో ప్రజల వెన్నంటి ఉన్నా**
**జమిలి ఎన్నికలు మంచిదేనన్న చంద్రబాబు**



అమరావతి,అక్టోబర్ 9 : ఈవీఎంలపై చెత్త మాటలు మాట్లాడటానికి జగన్‌కు సిగ్గుండాలంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘాటైన పదజాలంతో విరుచుకుపడ్డారు. జగన్ రాష్ట్రానికి పట్టిన అతిపెద్ద అరిష్టం అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అసభ్య పదజాలానికి మారు పేరుగా వైసీపీ మారితే.. బూతుల్ని పేటెంట్‌గా వైసీపీ నాయకులు తీసుకుంటున్నారంటూ విమర్శించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు జరుగుతున్న నష్టంపై ఒక్కసారి కూడా నోరుమెదపని వారు.. ఇప్పుడు తమను విమర్శిస్తారా? అని ప్రశ్నించారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎట్టి పరిస్థితుల్లోనూ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ కాకూడదని, అదే సమయంలో నష్టాలకు ప్రత్యామ్నాయాలు ఆలోచించాలని సీఎం చంద్రబాబు అన్నారు.

మొన్నటి వరదల్లో 10 రోజులు బురదలోనే ఉన్నామన్న సీఎం చంద్రబాబు.. వరదల సమయంలో ప్రతిపక్ష నేతలు ఎక్కడ ఉన్నారు? అంటూ నిలదీశారు. ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు ఇబ్బందులు సహజమన్నారు. వరద విరాళాలు రూ. 450కోట్లు వచ్చాయని సీఎం వెల్లడించారు. హరియాణాలో భాజపా హ్యాట్రిక్ విజయం ఎన్డీయేకు శుభసూచికమని చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రధాని మోదీపై నమ్మకం ఉంచిన ప్రజలు.. సుస్థిరత, అభివృద్ధికే ఓటేశారన్నారు. అటు జమ్మూకశ్మీర్‌లోనూ బలమైన పార్టీగా భాజపా ఎదిగిందన్నారు. భాజపాకు ఓట్ల శాతం బాగా పెరిగిందని చెప్పారు. మంచి పనులు చేసే ప్రభుత్వాలను ప్రజలు ఆదరిస్తారని చెప్పారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లోనూ ఎన్డీయేకు మంచి ఫలితాలు వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. 'ఏటా ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు రావడం వల్ల అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుంది. పార్లమెంటు, అసెంబ్లీ, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే బాగుంటుంది. అన్నింటికీ ఒకేసారి ఎన్నికలు జరిగితే అభివృద్ధిపై దృష్టిసారించవచ్చు. ఇతర దేశాల్లో వృద్ధుల సమస్య పెరుగుతోంది. యువత.. మన దేశానికి గొప్ప బలం. విధ్వంసకర పాలన వల్ల రాష్ట్రం ఎలా ధ్వంసమైందో గత ఐదేళ్లలో చూశాం. సుపరిపాలన వల్ల వచ్చే లాభాలను ప్రజలు చూశారు గనకే హరియాణాలో మూడోసారి భాజపా అధికారంలోకి వచ్చింది. భాజపా అగ్రనాయకత్వం పనిచేసే విధానం వల్ల హరియాణాలో గెలిచారని అన్నారు.

## వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు.. గుడ్ బుక్‌ను మేయింటెనెన్స్ చేస్తాం

అమరావతి : ఏపీ మాజీ సీఎం , వైసీపీ నేత వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రెడ్‌బుక్‌ను మేయింటెనెన్స్ చేయడం కష్టమైనా పని కాదని అయితే తాము గుడ్ బుక్ ను పెట్టి మంచి పనులు చేసే వారి పేర్లను వివరాలను నమోదు చేసుకుంటామని వెల్లడించారు. తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో బుధవారం మంగళగిరి వైసీపీ కార్యకర్తల సమావేశంలో జగన్ మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత మంచి చేసిన వారి పేర్లను గుర్తు చేసుకుని వారికి అండగా ఉంటూ పదోన్నతులు కల్పిస్తామని పేర్కొన్నారు. కూటమి నాయకులు కొత్త సంప్రదాయాలకు నాంది పలుకుతున్నారని రెడ్‌బుక్ గురించి వ్యాఖ్యనించారు. చంద్రబాబు చేసేవన్ని మోసాలు, అబద్దాలేనని దుయ్యబట్టారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు వస్తుంటాయి. కష్టాల నుంచి హీరోలు, నాయకులు పుడుతుంటారని అన్నారు. తిరిగి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని , కాలర్ ఎగురేసుకునేలా పనులు చేద్దామని కార్యకర్తల్లో ధైర్యం నింపారు. జరుగాలంటే నియోజకవర్గం, బ్రలంగా ఉండాలని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఢీ అంటే ఢీ అనేలా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# సరస్వతీ అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ

**అమ్మవారి దర్శనం కోసం భారీగా భక్తులు రాక**
**కూతురు ఆద్యతో అమ్మవారిని దర్శించుకున్న పవన్**
**అమ్మవారి సేవలో మంత్రి అనిత తదితరులు**





విజయవాడ,అక్టోబర్9 ఇంద్రకీలాద్రి పై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రుల్లో భాగంగా ఏడవరోజు బుధవారం అమ్మవారు సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం కావడంతో ఇంద్రకీలాద్రికి భక్తులు పోటెత్తారు. దీంతో అధికారులు అన్ని టిక్కెట్లు రద్దు చేసి, అన్ని క్యూలైన్లలో ఉచితంగా భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. అర్ధరాత్రి నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అలాగే దేశ వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. పలు ఆలయాల్లో అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మూలా నక్షత్రం కావడంతో దుర్గమ్మ సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ క్రమంలో దుర్గమ్మను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దర్శించుకున్నారు. కుమార్తె ఆద్యతో కలిసి ఆలయం వద్దకు చేరుకున్న పవన్‌కు అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు, అమ్మవారి చిత్ర పటం అందజేశారు. పవన్‌తోపాటు హోంమంత్రి వంగలపూడి అనిత, ఎంపీ కేశినేని శివనాథ్, మంత్రి నిమ్మల రామానాయుడు దుర్గమ్మను దర్శించుకున్నారు. ఇక ఉత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రికి భక్తులు పోటెత్తాన్నారు. దీంతో ఆ ప్రాంతమంతా జనసంద్రంగా మారింది. అలాగే అమ్మవారిని దర్శించుకునేందుకు హోం మంత్రి వంగలపూడి అనిత వచ్చారు. కాగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను చూడగానే భక్తులలో ఒక్కసారిగా ఉత్సాహం వచ్చింది. జై జనసేన జై పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు చేశారు. వినాయకుని గుడి వద్ద క్యూలైన్లు దాటి భక్తులు బారులు తీరారు. బాక్సుల విధానంలో రోప్‌ల సాయంతో యాభై మంది చొప్పున భక్తులను క్యూలైన్‌లోకి పోలీసులు పంపుతున్నారు. తొక్కిసలాటకు ఆస్కారం లేకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీని దృష్టి లో ఉంచుకుని సీపీ రాజశేఖర్ బాబు ముందస్తుగా అవసరమైన అన్నీ చర్యలు చేపట్టారు. కొండపైకి ఈరోజు ఎటువంటి వాహనాలను అనుమతించమని పోలీసులు వెల్లడించారు. కాగా బుధవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు.

## వరదసాయంపై ముఖాముఖి చర్చకు రండి

**నిజాలేంటో మీకు స్వయంగా వివరిస్తా**
**ఇష్టం వచ్చినట్లుగా ఆరోపణలు మానండి**
**వైసిపికి హోంమంత్రి అనిత ఘాటు హెచ్చరిక**

విజయవాడ,అక్టోబర్ 9 వరద సహాయానికి సంబంధించి సాక్షి పత్రికలో వచ్చిన వార్తలపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వరద సహాయంపై సాక్షి పత్రికలో ఇష్టం వచ్చినట్లు వార్తలు రాస్తున్నారని మండిపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. వరద సాయంపై చర్చకు రావాలంటూ వైసీపీకి హోంమంత్రి సవాల్ విసిరారు. సొంత పత్రికల్లో కాదు ఫేస్ టు ఫేస్ కూర్చుందామని ఛాలెంజ్ చేశారు. వరద సాయంపై చర్చించడానికి మేం సిద్ధం.. వైసీపీ నుంచి చర్చకు ఎవరైనా వస్తారా..? ఎన్టీఆర్ జిల్లాలో రూ. 92 కోట్లు మాత్రమే ఆహారం కోసం ఖర్చు చేశాం. వరద సాయం కింద ఎన్టీఆర్ జిల్లాకు విడుదల చేసిందే రూ. 139 కోట్లు. అంతకు మించి అవినీతి జరిగిందని ఎలా చెబుతారు.. అంటూ ప్రశ్నించారు. వరద సాయం అందించడమే కాకుండా.. బుడమేరు గండ్లను పూడ్చేలా మంత్రులకు బాధ్యతలు అప్పజెప్పారన్నారు. వరద సమయంలో దాదాపు పదిరోజుల పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టరేట్‌లో మకాం వేసి రాష్ట్రంలో ఉన్న వరద ప్రాంతాల్లో పరిస్థితి సమీక్షించారని.. అంతేకాకుండా వార్డులకు సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమించారని తెలిపారు. ప్రతి చిన్న అంశాన్ని పట్టించుకున్న చంద్రబాబు లాంటి నాయకుడు ఎవరైనా ఉంటారా అని అడిగారు. ఖజానా ఖాళీ చేసేసి.. అవినీతి ఖజానా అంటారా అంటూ మండిపడ్డారు. ఖజానాలో సొమ్మును తన జమానాలోనే జగన్ జమ చేసేసుకున్నారు అంటూ విరుచుకుపడ్డారు. ఎగ్ పఫ్‌లకు జగన్ హయాంలో ఖర్చు పెట్టినట్టు కాదని.. కూటమి ప్రభుత్వంలో ప్రజల కోసమే ఖర్చు పెడతామని స్పష్టం చేశారు. గ్యాస్ స్టవ్వులు కూడా బాగు చేయించిన సీఎం ఎవరైనా ఉంటారా అని ప్రశ్నించారు.

# ఎస్సీ వర్గీకరణ అమలుకు నిర్ణయం

## ఏకసభ్య కమిషన్ ఏర్పాటుకు సిఎం ఆదేశం

హైదరాబాద్,అక్టోబర్ 9 : తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం 60 రోజుల్లో నివేదిక ఇచ్చేలా ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆ నివేదిక వచ్చాకే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని నిర్ణయించారు. 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవాలని సీఎం సూచించారు. 24గంటల్లో కమిషన్‌కు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఉన్నత అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ఏకసభ్య కమిషన్ నివేదిక సమర్పించాలని సూచించారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణపై గత కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై ఇప్పటికే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. వివిధ అంశాలపై చర్చించిన క్యాబినెట్ సబ్ కమిటీ.. నాలుగోసారి సమావేశమై ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఏకసభ్య న్యాయ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు సమావేశమై చర్చించి ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కేబినెట్ సబ్ కమిటీ సూచనల ఆధారంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు.

# కాలుష్య నియంత్రణ మన తక్షణ కర్తవ్యం

**భూమిమీద కనీస బాధ్యత లేకుండా జీవనం తగదు**
**భవిష్యత్ తరలా కోసం మనమంతా కష్టపడాలి**
**డిప్యూడి సిఎం పవన్ కళ్యాణ్ పిలుపు**






విజయవాడ,అక్టోబర్9 : రానున్న ఐదేళ్ల కాలంలో ఎంతవరకు కాలుష్యాన్ని నియంత్రించాలనే అంశంపై ఆలోచన చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. నేను పర్యావరణ ప్రేమికుడిని.. ప్రకృతి బాగుండాలని కోరుకునే వ్యక్తిని.. ప్రకృతి ప్రేమికులు ఎంత తపన పడతారో నాకు తెలుసు. భూమి మీద కనీస బాధ్యత లేకుండా మనం జీవనం సాగిస్తున్నాం. భూమిని మనం సొంతం చేసుకోవడం కాదు.. భూవే ఏదొకనాటికి మనలను సొంతం చేసుకుంటుందని అన్నారు. పరిశ్రమల ఏర్పాటు, పర్యావరణ పరిరక్షణపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో విజయవాడలో వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు నిపుణులు, మేధావులు, ఎన్జీవోల సూచనలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ వర్క్‌షాపు ద్వారా పరిశ్రమల ఏర్పాటు, పర్యావరణ పరిరక్షణ రెండు అంశాలపై వేసే అడుగులపై అందరికీ స్పష్టత వస్తుందన్నారు. ఈ పీసీబీ ఛైర్మన్‌కు నా ఆలోచన చెప్పిన వెంటనే.. ఈ వర్క్‌షాపును ఏర్పాటు చేశారు. అన్ని రంగాల నిపుణులు, ఎన్జీవోలను ఆహ్వానించడం అభినందనీయం. 974 కిలోమీటర్ల కోస్టల్ కారిడార్ ఉంది.. దానిని అభివృద్ధి చేయాలి. పర్యావరణ సమతుల్యత దెబ్బ తినకుండా.. పరిశ్రమల ఏర్పాటు కావాలి. భవిష్యత్ తరాల కోసం.. మనమంతా ఇప్పటి నుంచే ఆలోచన చేయాలి. జల, వాయి కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ వర్క్‌షాపుకు వచ్చిన నిపుణులు సలహాలతో సమాజానికి మరింత మేలు జరగాలనేది నా ఆకాంక్ష. మీ అనుభవం, మీ మేధస్సు ఈ రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడాలి. విపరీతంగా కాలుష్యం పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. కాలుష్య కోరల నుంచి సమాజాన్ని రక్షించడంలో మీరంతా పాత్రధారులు కావాలి. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అంటే.. పరిశ్రమల యాజమాన్యాలలో అపోహలు ఉన్నాయి. ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులు పెడతారనే అభద్రత పీసీబీపై ఉంది. దీంతో ఆ తర్వాత పాలకులు పరిశ్రమల ద్వారా వచ్చే కాలుష్యాన్ని పట్టించుకోవడం మానేశారు. ఇక నుంచి పరిశ్రమల ఏర్పాటు, కాలుష్యం నివారణ రెండు అంశాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాం.

# సంపాదకీయం

గురువారం 10-10-2024

## డ్రాగన్ ను అడగడుగునా అడ్డుకుంటూ....

భారత్‌కు దాయాది దేశం పాకిస్తాన్ తలనొప్పిగా మారింది. ఉగ్రవాదులను, చొరబాట్లను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ భారత్‌లో అలజడికి ప్రయత్నిస్తోంది. ఐదేళ్లుగా మరో పొరుగు దేశం చైనా కూడా తన చర్యలతో భారత్‌ను కవ్విస్తోంది. తరచూ సరిహద్దులు మారుస్తూ.. మ్యాప్‌లు విడుదల చేస్తోంది. గాల్వన్‌లో అయితే చొరబాటుకు ప్రయత్నించింది. భారత సైన్యం దానిని తిప్పి కొంట్టింది. అప్పటి నుంచి చైనా భారత్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. అప్పటి నుంచి భారత్‌ను కవ్విస్తోంది. దీంతో మోదీ కూడా చైనాకు చెక్ పెట్టే చర్యలు మొదలు పెట్టారు. పలు చైనా యాప్‌లను బ్యాన్ చేసి కోట్ల రూపాయల ఆదాయానికి గండి కొట్టాడు. చైనా తయారీ వస్తువుల దిగుమతిపై ట్యాక్స్‌లు పెంచారు. చాలా వరకు దిగుమతులు తగ్గించారు. ఈ నేపథ్యంలో చైనా దొడ్డిదారిన భారత్‌పై నిఘా పెడుతోంది. మనతో సన్నిహితంగా ఉండే, శ్రీలంక, మాల్దీవులను మచ్చిక చేసుకుని సరిహద్దుల్లో నిఘా పెంచుతోంది. ఇక భారత సరిహద్దుల్లో అనేక నిర్మాణాలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో భారత్ కూడా చైనా ఎత్తుకు పైఎత్తులు వేస్తోంది.పొరుగు దేశాలపై నిఘా కోసం చైనా ప్రత్యేకంగా బెలూన్లు తయారు చేసి వినియోగిస్తోంది. తాజాగా ఈ బెలూన్లను కూల్చివేసే అంశంపై భారత వాయుసేన దృష్టిపెట్టింది. దాదాపు 15 కిలోమీటర్ల ఎత్తులో ప్రయాణిస్తున్న వస్తువులను కూల్చడంపై ఎయిర్‌ఫోర్స్ కమాండోలకు శిక్షణ ఇచ్చింది. అత్యంత ఎత్తులో ఉన్న బెలూన్లను కూల్చే ఆపరేషన్‌లో రఫేల్ యుద్ధ విమానాలు పాల్గొన్నాయి. దీనిలో ఉపయోగించిన బెలూన్లకు పేలోడ్‌ను కూడా అమర్చారు. దీనిని 55 వేల అడుగుల ఎత్తులో ఒక క్షిపిణిని ప్రయోగించి కూల్చేశారు. దీంతో గగనతలంల నిదానంగా కదిలే భారీ టార్గెట్లను కూడా కూల్చే సత్తాను భారత్ ఏర్పాటు చేసుకుంది.ఇక డ్రాగన్ కంట్రీ చైనా 2023 నుంచి నిఘా బెలూన్లను ప్రయోగిస్తోంది. అమెరికాలో దక్షిణ కరోలినా గగనతలంల ఓ నిఘా బెలూన్ ప్రత్యక్షమై సంచలనం సృష్టించింది. నాడు అమెరికా యుద్ధ విమానం ఎఫ్?22 సాయంతో దీనిని కూల్చారు. ఆ తర్వాత ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలపై చైనా నిఘా బెలూన్లు కనిపించాయి. భారత్‌లో కూడా త్రివిద దళాల కమాండ్ ఉన్న అండమాన్ నికోబార్ దీవులపైనా కనిపించాయి. మరో వైపు క్వాడ్‌లో ఆతిథ్య అమెరికాతో పాటు భారత్, ఆస్ట్రేలియా, జపాన్‌లకు సభ్యత్వం ఉంది. జో బైడెన్, మోదీతో పాటు ఆస్ట్రేలియా, జపాన్ ప్రధానమంత్రులు ఆంథోని అల్బనీస్, ఫ్యుమియో కిషిడ ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు. సుమారు మూడు గంటల పాటు ఈ సమ్మిట్ కొనసాగింది. పలు అంశాలు ఇందులో చర్చకు వచ్చాయి.సభ్య దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించడం, ఫ్రీ అండ్ ఓపెన్ ఇండో–పసిఫిక్ రీజియన్ ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వడం, ఆరోగ్య భద్రత, విపత్తుల నిర్వహణ, సరిహద్దుల భద్రత, మౌలిక సదుపాయాల కల్పన, వాతావరణ మార్పు లు, సైబర్ సెక్యూరిటీ అంశాలపై చర్చించారు. ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తత పరిస్థితులు, ఘర్షణలతో సతమతమౌతోన్న ప్రస్తుత పరిస్థితుల్లో క్వాడ్ సదస్సు ఏర్పాటు కావడం అత్యవసరమని ప్రధాని మోదీ అన్నారు. సభ్య దేశాల సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతను పరస్పరం గౌరవించుకో వడం, వివాదాలను శాంతియుత వాతావరణంలో పరిష్కారించుకోవ డానికి చర్చలే శరణ్యమని చెప్పా రు.స్వేచ్ఛా వాణిజ్యం, సమ్మిళిత, సుసంపన్నమైన ఇండో–పసిఫిక్ రీజియన్‌ను నెలకొల్పుకోవాలనేదే క్వాడ్ భాగస్వామ్య దేశాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. మిగిలిన దేశాలకు క్వాడ్ ఓ దిక్సూచిగా మారుతుందని మోదీ వ్యాఖ్యానించారు. సమావేశం అనంతరం జో బైడెన్, మోదీ, ఆంటోనీ అల్బనీస్, ఫ్యుమియో కిషిడ.. జాయింట్ స్టేట్‌మెంట్ విడుదల చేశారు.దక్షిణాసియా రీజియన్‌లో తరచూ సరిహద్దు జలాల్లోకి ప్రవేశిస్తూ ఉద్రిక్తతలకు కారణమౌతోన్న చైనాను అడ్డుకోవడానికి ప్రత్యేకంగా ఓ వ్యవస్థను తెర మీదికి తీసుకుని రావాలని నిర్ణయించారు.

## పేద ప్రజల సంక్షేమమే టిడిపి ప్రభుత్వ ధ్యేయం

### అన్నా క్యాంటీన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ





విభారె న్యూస్ అక్టోబర్ 09 ఆళ్లగడ్డ మా ప్రతినిధి:– పేద ప్రజల సంక్షేమమే టిడిపి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు.. పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఐదు రూపాయలకే నాణ్యమైన అల్పాహారాన్ని ప్రజలకు వడ్డించి వారితో కలిసి అల్పాహారాన్ని తిన్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ చెప్పిన మాట ప్రకారం ఆళ్లగడ్డలో అన్నా క్యాంటీన్ ను ప్రారంభించామని వైసిపి నాయకులు కూడా ఇది మంచి కార్యక్రమం అని అంటున్నారని బయటపడి చెప్పడం లేదన్నారు. ఐదు రూపాయలకే అన్నం దొరికే అన్నా క్యాంటీన్ లను అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి ప్రభుత్వం ఎందుకు మూసి వేయించారో వారికే తెలియదన్నారు. పేద ప్రజల కడుపు కొట్టే ఆలోచన ఎలా వచ్చిందో వారికే తెలియాలన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో రెండు అన్నా క్యాంటీన్ లను ఏర్పాటు చేస్తామని గతంలో మాట ఇచ్చామని త్వరలోనే రెండవ అన్నా క్యాంటీన్ ను ప్రారంభిస్తామన్నారు. మున్సిపాలిటీ లోనే కాకుండా మండల కేంద్రాలలో కూడా అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకోబోతుందన్నారు. వైసిపి నాయకులు ఆళ్లగడ్డలో అరాచకాలు, అన్యాయాలు జరుగుతున్నాయని ప్రెస్ మీట్ లలో చెప్పారని మంచి పనులు జరుగుతుంటే మాత్రం ముందుకు రారని ఎద్దేవా చేశారు. కలెక్టర్ దగ్గరకు వెళ్లి సర్పంచ్ లకు నిధులు రాలేదని బిల్లులు పెట్టలేదని వైసిపి నాయకులు ఫిర్యాదు చేశారని ప్రభుత్వం ఏదైనా సమావేశాలు పెడితే వైసిపి కౌన్సిలర్లు, ఎంపీటీసీలు సమావేశాలకు రారని జీతాలు బిల్లులు పెట్టాలని అడుగుతున్నారన్నారు. వారికి ఒకటే చెబుతున్నానని ఇది ప్రజల ప్రభుత్వం అని ఏదో ఊహించుకొని సమావేశాలకు రాకూడదని ఆలోచన పక్కన పెట్టాలన్నారు. ప్రజలందరికీ సేవ చేసేలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి, వైస్ చైర్మన్ నాయబ్ రసూల్ , కమిషనర్ వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్ హుస్సేన్ భాష, డాక్టర్ రాంగోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు సిద్ధం రెడ్డి జాఫర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, చింతకుంట్ల రామశేఖర్ రెడ్డి , బద్రి సుధాకర్ రెడ్డి, సింగం వెంకట సుబ్బమ్మ , జనసేన నాయకులు మైలేరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఉమ్మడి కూటమి అభ్యర్థులను గెలిపించండి. జిల్లా టిడిపి, జనసేన, బి. జె.వి. నాయకులు







విభారే న్యూస్.. అక్టోబర్ 9 కర్నూలు ప్రతినిధి సాగునీటి సంఘాల ఎన్నికలకు ప్రకటన వెలువడినందున ఉమ్మడి కర్నూలు జిల్లాలోని కె.సి. కెనాల్, తుంగభద్ర యల్.యల్.సి., మరియు హంద్రీనీవా వంటి నీటిసంఘాలకు కూడా ఎన్నికలు జరగనున్నాయనీ, అందువల్ల తెలుగుదేశం, బి.జె.పి. జనసేన పార్టీల తరుపున పోటీచేయనున్న అభ్యర్థులను గెలిపించవలసినదిగా కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, మాజీ మంత్రి కె.యి.ప్రభాకర్,జనసేన అధ్యక్షులు సురేష్ విజ్ఞప్తిచేశారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా, మీడియా ప్రతినిధుల సమావేశంలో ఈ విషయాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి, జనసేన, బి.జె.పి. కూటమి ప్రభుత్వం నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా భాధ్యతలు చేపట్టిన తర్వాత అభివృద్ధి సంక్షేమం రెండు సమదృష్టితో ముందుకు తీసుకొని వెల్లుచున్నారనీ, అందువల్లనే రాష్ట్రంలోని ప్రజలు కూటమి ప్రభుత్వానికి తమ పూర్తి మద్దతు తెలుపుచున్నారనీ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేయడంతో అనందంగా ఉన్నారనీ, ఎంతో మంది తెలుగుదేశంపార్టీకి మద్దతు పలుకుతున్నారనీ, కూటమి లోని పార్టీలు కూడా అను నిత్యం ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను తమ పరిధిలో ప్రజలకు వివరిస్తూ ముందుకు వెల్తున్నారనీ, సాగునీటి సంఘాల ఎన్నికలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుకు నాంధీ కావాలనీ, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కర్నూలు జిల్లాలో స్థానిక సంస్థలలో తెలుగుదేశంపార్టీ జడ్పిటిస్ స్థానాలను మొత్తం మూడొంతుల మెజార్టీసీట్లలో ఏకగ్రీవంగా గెలుచుకోవడం జరిగిందనీ, అదేవిధంగా ప్రస్తుతం కూడా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవంగా గెలుచుకొని చరిత్రను పునరావృతం చేయాలనీ విజ్ఞప్తిచేశారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి చూసి ఇప్పటికే గ్రామలలో తెలుగుదేశం పార్టీలో చేరికలు మొదలయ్యాయనీ, త్వరలో ఆదోనిలో నిర్వహించనున్న కార్తిక మహోత్సవానికి గౌడ సోదరులు 10 వేలకు తగ్గకుండా హాజరయ్యేలా నిర్వహించేందుకు ఏర్పాటుల చేసుకోవడం జరుగుతుందనీ, ఈ రోజు మంత్రాలయం నియోజకవర్గం నుండి కొన్ని గ్రామలకు చెందిన గౌడ సోదరులు తెలుగుదేశం పార్టీలో చేరటం జరిగిందనీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నంద్యాల నాగేంద్రకుమార్, కె.యి. జగదీష్, యల్.వి. ప్రసాద్, ముదలగు వారు పాల్గొన్నారు.

## హర్యానాలో బీజేపీకి బిగ్ బూస్ట్.. సావిత్రి జిందాల్ సహా వారంతా కమలం పార్టీవైపే




హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ హ్యాట్రిక్ విజయం నమోదు చేసిన విషయం తెలిసిందే. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందలు చేస్తూ మంగళవారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో జయకేతం ఎగురవేసింది. 90 అసెంబ్లీ స్థానాలకు గానూ 48 చోట్ల కమలం పార్టీ విజయం సాధించగా.. కాంగ్రెస్ కేవలం 37 సీట్లకే పరిమితమైంది. దీంతో హర్యానాలో కమలం పార్టీ ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టబోతోంది.ఈ నేపథ్యంలోనే తాజా ఎన్నికల్లో గెలిచిన స్వతంత్ర అభ్యర్థులు బీజేపీకి మద్దతు ప్రకటించారు. భారత్‌లోనే సంపన్న మహిళ, జిందాల్ గ్రూప్ చైర్‌పర్సన్, హర్యానా మాజీ మంత్రి సావిత్రి జిందాల్ సహా ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు తాజా ఎన్నికల్లో గెలుపొందిన విషయం తెలిసిందే. అందులో ఇద్దరు ఇప్పటికే బీజేపీకి మద్దతు ప్రకటించారు. ఈ మేరకు దేవేందర్ కద్యాన్, రాజేశ్ జూన్‌లు ఇవాళ బీజేపీ అధినాయకత్వంతో భేటీ అయ్యారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ నివాసంలో ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ మోహన్ లాల్ బడోలీ సమక్షంలో వీరిద్దరూ కమలం పార్టీతో చేతులు కలిపారు. బీజేపీ రెబల్‌గా బరిలోకి దిగిన కద్యాన్.. గనౌర్ అసెంబ్లీ స్థానం నుంచి విజయం సాధించగా.. రాజేశ్ బహదూర్‌ఘర్‌లో జేపీపీ అభ్యర్థిని ఓడించారు. ఇప్పుడు వీరిద్దరూ కమలం పార్టీతో చేతులు కలిపారు.ఇక భారతదేశంలోని అత్యంత ధనిక మహిళ అయిన సావిత్రి జిందాల్ ఈ ఏడాది మార్చిలో కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. అయితే, పార్టీ అధిష్ఠానం ఆమెకు టికెట్ కేటాయించలేదు. దీంతో సావిత్రి జిందాల్ హిసార్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. ఇప్పుడు ఆమె కూడా బీజేపీకే మద్దతు ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.కాగా, సావిత్రి జిందాల్ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. ఆమె 2005 జిందాల్ హిసార్ నియోజకవర్గం నుంచి హర్యానా విధానసభకు ఎన్నికయ్యారు. అంతకు ముందు ఆమె భర్త ఓం ప్రకాశ్ జిందాల్ చాలాకాలం పాటు హిసార్‌కు ప్రాతినిధ్యం వహించారు. 2009లో జరిగిన ఎన్నికల్లో గెలుపొందారు. 29 అక్టోబర్ 2013న హర్యానా ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా నియామకమయ్యారు.

## శానిటేషన్ వర్కర్స్ కు దుస్తులు పంపిణీ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 09–: పట్టణంలో 12వ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్ లాల్ ఆధ్వర్యంలో 12వ వార్డు సచివాలయంలో ఉన్న శానిటేషన్ సిబ్బందికి దుస్తులను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు. దసరా పండుగ సందర్భంగా శానిటేషన్ సిబ్బందికి దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ దసరా పండుగ అనేది హిందువుల ముఖ్యమైన పండుగలలో ఒక పెద్ద పండుగని ఈ పండుగను ప్రజలందరూనెలకొల్పి పూజలు నిర్వహించి అమ్మవారికృపకు పాత్రులు అవుతారని . ఇలాంటిమంచి పండుగ రోజు 12వ వార్డు కౌన్సిలర్‌ఖండే శ్యామ్ సుందర్ లాల్ ఒక మంచినిర్ణయాన్ని తీసుకుని శానిటేషన్ సిబ్బందికిదుస్తులు పంపిణీ చేయడం చాలా మంచిపరిణామమని అందరూ నూతన దుస్తులనుధరించి ఆహ్లాదకర వాతావరణంలో దసరాపండుగను జరుపుకోవాలన్నారు .ఈకార్యక్రమంలో బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్త, కండె ఆనంద్, చింతల కుమార్, గెలివిశేఖర్,చలంబాబు, మలిపెద్ది నాగరాజు,జనార్ధన్, జయకర్, అమృత్, ఇసుక చాంద్,చంద్రమౌళి, దస్తగిరి,శానిటరీ ఇన్స్పెక్టర్‌శివప్రసాద్ రెడ్డి. మురళీధర్. తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వాసవి మాత, నగరేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న వైఎస్ఆర్సిపి నాయకులు ప్రదీప్ రెడ్డి..






విభారె న్యూస్ అక్టోబర్ 09 ఎమ్మిగనూరు..బుధవారం ఉదయం దేవి శరన్నవరాత్రుల మహోత్సవాన్ని పురస్కరించుకొని మూలా నక్షత్రం శుభ సందర్భంగా మంత్రాలయం వైఎస్సార్సీపి సీనియర్ నాయకులు వై.ప్రదీప్ రెడ్డి శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు అమ్మవారిని సందర్శించుకుని తీర్థ ప్రసాదాలను, స్వీకరించి పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ వాసవి మాత..



విభారె న్యూస్ అక్టోబర్ 09 ఎమ్మిగనూరు...దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా బుధవారం మూలా నక్షత్రం ను పురస్కరించుకొని అమ్మవారికి సరస్వతి దేవి అలంకరణను నిర్వహించారు .భక్తులకు వాసవి మాత సరస్వతి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. మూలా నక్షత్రం సందర్భంగా పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీచేశారు.భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునేది బిఆర్ఎస్ పార్టీ

### చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి,కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా ఆపదలో వెన్నంటే ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకునేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన దండుగుల రాజం గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా మృతునికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున రెండు లక్షల రూపాయల చెక్కును బుధవారం చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అందజేసి మాట్లాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త దండుగుల రాజం పార్టీకోసం ఎనలేని సేవలు చెయ్యడం జరిగిందన్నారు.భారతదేశంలో 60 లక్షల సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని,దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా కార్యకర్త చనిపోయిన ఆదుకోదని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బారాస వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు,మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ప్రతీ కార్యకర్తకు వెన్నుదన్నుగా నిలిస్తున్న గర్వించదగ్గ నాయకులు అని అన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వెంట సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పొనుగోటి కృష్ణారావు, బారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, చొప్పదండి నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు బందారపు అజయ్ కుమార్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కొత్తూరు స్వామి,గ్రామైక్య సంఘం అధ్యక్షుడు భారాసా సీనియర్ నాయకులు అంకం రాజేశం,కొండగట్టుదేవస్థానం

# మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ అరెస్టు

వికారాబాద్ : ఫార్మాకంపెనీలను ఏర్పాటు చేయరాదని డిమాండ్ చేస్తూ, .రైతులకు అండగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మహా పాదయాత్ర ప్రారంభించారు. కార్యక్రమానికి మద్దతుగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తదితరులు వచ్చారు. వారిని పోలీసులు బొంరాస్ పెట్ మండలం,తుంకి మెట్ల లో అడ్డుకున్నారు. అరెస్టు చేసి పర్గి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ నేపథ్యంలో ఇరు వర్గాలకు తీవ్ర వాగ్వాదం నెలకొంది.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ
## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..
## బొల్లారంలో బతుకమ్మ ఘాట్ ప్రారంభం

పటాన్ చెరు : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో 77 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన బతుకమ్మ ఘాట్, హై మాస్ట్ లైట్లను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఘాట్ ఆవరణలో జమ్మిచెట్టు మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. బొల్లారం మున్సిపల్ ప్రజల కోసం అన్ని వసతులతో బతుకమ్మ ఘాట్ నిర్మించడం ఆనందకరమన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి, సీనియర్ నాయకులు కౌన్సిలర్ చంద్రారెడ్డి, హనుమంత్ రెడ్డి, వరప్రసాద్ రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాన్ని ధనవంతుణ్ణి చేయడమే స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్యం
### మంత్రి అనగాని సత్య ప్రసాద్

బాపట్ల : విజన్ 2020 తో హైదరాబాదులో ఇలాంటి మార్పు వచ్చిందో అంతకంటే పెను మార్పులు స్వర్ణాంధ్ర 2047 తో ఆంధ్రప్రదేశ్ లో అన్ని రంగాల్లోనూ జరగనున్నాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. గ్రామస్థాయి నుంచి బిఫోర్ను అమలు చేయాలి. పేదరికాన్ని నిర్మూలించాలి. 74 కిలోమీటర్ల సముద్ర తీరం గల బాపట్ల జిల్లాను ఆఖ్వారంగంలో ప్రథమ స్థానంలో నిలపవచ్చు. పారిశ్రామిక రంగంలో 24వ స్థానంలో ఉన్న బాపట్ల జిల్లాను విజన్ 2047 ద్వారా రెండో స్థానానికి తీసుకురావాలని అన్నారు. బాపట్లలో జిల్లా ఆసుపత్రిని, వైద్య కళాశాలను ఏర్పాటు చేస్తామని అన్నారు.

## జమ్మూలో ద్వేషాన్ని నింపిందెవరు.. కాంగ్రెస్ పార్టీనా.. బీజేపీపై ఫరూఖ్ అబ్దుల్లా ఫైర్



న్యూఢిల్లీ, అక్టోబరు 9,జమ్ముకశ్మీర్ లో కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారం చేసిందంటూ ప్రధాని నరేంద్రమోదీ చేసిన వ్యాఖ్యలపై నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధినేత ఫరూఖ్ అబ్దుల్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. 'జమ్ముకశ్మీర్‌లో ద్వేషానికి పుట్టుకను ఇచ్చిందెవరు..? కాంగ్రెస్ పార్టీనేనా..?' అని బీజేపీని ఉద్దేశించి ఫరూఖ్ అబ్దుల్లా వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. జమ్మూలో ద్వేషానికి బీజం వేసిందే బీజేపీ కదా అని మండిపడ్డారు.'ఎన్నికలకు ముందు జమ్ముకశ్మీర్‌లో విద్వేషాలు సృష్టించేందుకు హోంమంత్రి అమిత్ షా వచ్చాడు. ప్రధాన మంత్రి మోదీ వచ్చాడు. పలువురు కేంద్ర మంత్రులు వచ్చారు. గతంలో ఇక్కడ ఉగ్రవాదం ఉండేదని చెప్పారు. మేం ఎన్నడూ ఉగ్రవాదాన్ని సహించలేదు. భవిష్యత్తులో కూడా సహించబోం' అని ఫరూఖ్ అబ్దుల్లా అన్నారు. అదేవిధంగా జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ అసెంబ్లీకి ఐదుగురు ఎమ్మెల్యేలను నామినేట్ చేయడంపై కూడా అబ్దుల్లా స్పందించారు.'భారత రాజ్యాంగం ప్రకారం ఇలా లెఫ్టినెంట్ గవర్నర్ జమ్ముకశ్మీర్ అసెంబ్లీకి ఎమ్మెల్యేలను నామినేట్ చేయకూడదు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆ పని చేస్తుంది. దీనిపై మేం సుప్రీంకోర్టు వెళ్తాం. భారత రాజ్యాంగం ప్రకారం సుప్రీంకోర్టు మా పిటిషన్‌పై విచారణ జరిపి, మాకు న్యాయం చేస్తుందని మేం భావిస్తున్నాం' అని అబ్దుల్లా ఆశాభావం వ్యక్తం చేశారు.కాగా జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ ? కాంగ్రెస్ పార్టీల కూటమి విజయం సాధించింది. మొత్తం 90 స్థానాలకుగాను కూటమి 49 స్థానాల్లో గెలిచింది. అందులో నేషనల్ కాన్ఫరెన్స్ 42, కాంగ్రెస్ 6, సీపీఎం ఒక స్థానం దక్కించుకున్నాయి.

# ఆదాయంలో నాలుగో స్థానంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

హైదరాబాద్, అక్టోబరు 9, (న్యూస్ పల్స్)భారతీయ రైల్వే దేశంలోనే అతి పెద్ద రవాణా వ్యవస్థ. ప్రతిరోజూ కోట్లాది మందిని తమ గమ్య స్థానాలకు సురక్షితంగా చేరుస్తుంది. ప్రపంచంలోనే ఇండియన్ రైల్వేస్‌ది ప్రత్యేక స్థానం. ప్రతి ఏడాదిలానే ఈ ఏడాది సైతం రైల్వే స్టేషన్ల ఆదాయాన్ని రైల్వే శాఖ వెల్లడించింది. 2023 - 24 ఆర్థిక ఏడాదికి సంబంధించి ఎక్కువ ఆదాయం పొందిన 100 రైల్వే స్టేషన్లలో న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ అగ్రస్థానంలో ఉంది. పశ్చిమబెంగాల్‌లోని హౌరా స్టేషన్ రెండో స్థానం, చెన్నైలోని ఎంజీఆర్ సెంట్రల్ మూడో స్థానం, తెలంగాణలోని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నాలుగో స్థానంలో ఉన్నట్లు ప్రకటించింది. భారతీయ రైల్వేకు ఏటా ఢిల్లీ రైల్వే స్టేషన్ నుంచి రూ.3,337 కోట్ల ఆదాయం వస్తుండగా టాప్‌లో నిలిచింది. హౌరా రైల్వే స్టేషన్‌కు రూ.1,692 కోట్ల వార్షిక ఆదాయం రాగా.. చెన్నై సెంట్రల్‌కు రూ.1,299 కోట్లు వచ్చాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ రూ.1,276 కోట్లు ఆర్జించింది. అలాగే, రూ.500 కోట్ల కంటే ఎక్కువ ఆదాయం వస్తున్న రైల్వే స్టేషన్లు నాన్ సబర్బన్ గ్రూప్ 1 కేటగిరీ కింద చేర్చారు. ఈ జాబితాలో మొత్తం 28 స్టేషన్లు స్థానం దక్కించుకున్నాయి.అటు, ప్రయాణికుల సంఖ్యా పరంగా చూస్తే ముంబైలోని థానే రైల్వే స్టేషన్ టాప్ ప్లేస్‌లో నిలిచింది. 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో




93.06 కోట్ల మంది ప్రయాణికులు ఈ స్టేషన్ గుండా ప్రయాణించారు. ముంబైలోని కల్యాణ్ రైల్వే స్టేషన్ రెండో స్థానంలో నిలిచింది. ఏటా ఇక్కడి నుంచి 83.79 కోట్ల మంది ప్రయాణిస్తున్నారు. అలాగే, న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ నుంచి 39.36 కోట్ల మంది ప్రయాణిస్తున్నారు. అలాగే, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సైతం ఈ జాబితాలో చోటు దక్కించుకుంది. దక్షిణ మధ్య రైల్వేలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ తర్వాత ఎన్ఎస్‌జీ 1 హోదా విజయవాడ మాత్రమే సాధించింది. ఈ గుర్తింపుతో కేంద్ర ప్రభుత్వం ఈ స్టేషన్లకు మరిన్ని నిధులు కేటాయించనుంది. ప్రయాణికులకు సైతం ఆధునిక సౌకర్యాలు కల్పించనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణమే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

ఆదాయం పూర్తి వివరాలు
న్యూఢిల్లీ - రూ.3,337 కోట్లుహౌరా (వెస్ట్ బెంగాల్) - రూ.1,692 కోట్లుచెన్నై సెంట్రల్ (తమిళనాడు) - రూ.1,299 కోట్లు
సికింద్రాబాద్ (తెలంగాణ) - రూ.1,276 కోట్లు
హజరత్ నిజాముద్దీన్ (ఢిల్లీ) - రూ.1,227 కోట్లు
లోకమాన్య తిలక్ టెర్మినల్ (ముంబై) - రూ.1,036 కోట్లు
అహ్మదాబాద్ (గుజరాత్) - రూ.1,010 కోట్లు
ముంబై సీఎస్‌టీ (మహారాష్ట్ర) - రూ.982 కోట్లు
ప్రయాణికుల సంఖ్యాపరంగా చూస్తే..
న్యూఢిల్లీ - 39,362,272
హౌరా (వెస్ట్ బెంగాల్) - 61,329,319
చెన్నై సెంట్రల్ (తమిళనాడు) - 30,599,837
సికింద్రాబాద్ (తెలంగాణ) - 27,776,937
హజరత్ నిజాముద్దీన్ (ఢిల్లీ) - 14,537,686
లోకమాన్య తిలక్ టెర్మినల్ (ముంబై) - 14,680,379
అహ్మదాబాద్ (గుజరాత్) - 18,260,021

# హోమ్ మంత్రి కావాలనుకొని... చివరకు అక్కడికే పరిమితమా...
## కొండా సురేఖపై అధిష్టానం సీరియస్

న్యూఢిల్లీ, అక్టోబరు 9, (న్యూస్ పల్స్) అమాత్యులవారు అందనంత స్థాయికి వెళ్లాలని ఆశపడ్డారు. సీఎం తర్వాత అంతటి పోస్ట్‌లో ఉండాలని అనుకున్నారు. ప్రమోషన్‌తో పెద్ద పదవి చేపట్టి తన తడాఖా ఏంటో చూపించాలనుకున్నారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌ను చేతిలో పెట్టుకుని.. హడలెత్తించాలన ుకున్నారు.అందుకోసం ఢిల్లీ లెవల్‌లో లాబీయింగ్ కూడా చేసినట్లు టాక్. కానీ అనుకోని చిక్కులు ఆమె వెంటపడ్డాయి. ఉన్న పదవే ఊస్ట్ అయ్యేలా ఉంది. ఆమె హోంమంత్రి కావాలని కలలు కన్నారా.? కాంట్రవర్సీ కామెంట్స్‌తో అసలుకే ఎసరు వచ్చిందా.? ప్రమోషన్ వస్తుందనుకుంటే ఇలా అయ్యిందేంటని తలపట్టుకుంటున్నారా.? ఎవరా మంత్రి.? ఏమనుకుంటే ఏమైంది.?కొండా సురేఖ పదిరోజులుగా టాక్ ఆఫ్ ది మీడియా అయిపోయారు. మెయిన్ స్ట్రీమ్ మీడియా అయినా..సోషల్ మీడియా అయినా ఆమె సెంట్రిక్‌గా చర్చ జరుగుతోంది. ఒకే ఒక స్టేట్‌మెంట్‌తో అందరికీ టార్గెట్ అయిపోయారామె. నాగార్జున ఫ్యామిలీ, సమంత మీద కామెంట్స్ చేసి తీవ్ర దుమారం లేపారు కొండా సురేఖ.దీంతో ఆమెను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్న డిమాండ్లు జోరందుకున్నాయి. ఏకంగా ఆమె మీద పరువునష్టం దావా కూడా వేశారు హీరో నాగార్జున. అయితే ఈ వివాదం జరిగి కంటే ముందు కొండా సురేఖ హోంమంత్రి కావాలనుకున్నారట. అందుకోసం ఢిల్లీ లెవల్‌లో ప్రయత్నం కూడా చేశారని టాక్ వినిపిస్తోంది. అనుకోని చిక్కుల్లో పడి చివరికి ఉన్న మంత్రి పదవికే ఎసరొచ్చిందన్న ప్రచారం జరుగుతోంది.ఇప్పటికే తెలంగాణ సర్కార్‌లో అటవీ, దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న కొండా సురేఖ.. హోంమంత్రిగా ప్రమోషన్ ఇవ్వాలని అధిష్టానం పెద్దల దగ్గర లాబీయింగ్ చేశారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇంతలో నాగార్జున కుటుంబంపై వ్యాఖ్యలు చేయడం..ఆ వివాదం చిలికిచిలికి గాలివానగా మారడంతో ఇప్పుడు ఆమెపై ఏ క్షణంలోనైనా వేటు పడే ఛాన్స్ ఉందన్న టాక్ వినిపిస్తోంది.బీఆర్ఎస్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విమర్శించే క్రమంలో ఆమె నాగార్జున కుటుంబంతో పాటు..నాగచైతన్య, సమంతల విడాకులపై సంచలన ఆరోపణలు చేయడంతో వివాదం రాజుకుంది. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు కాంగ్రెస్ నేతలు కొండా సురేఖతో ప్రకటన చేయించినా..అప్పటికే పెద్ద ఇష్యూ అయిపోయింది. ఫిర్యాదులు వెల్లువెత్తడంతో కాంగ్రెస్ అధిష్టానం కూడా సీరియస్‌గా ఉన్నట్లు చర్చ జరుగుతోంది.కొండా సురేఖ వ్యాఖ్యల వివాదం నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో ఓ ఆసక్తికరమైన అంశంపై చర్చ జరుగుతోంది. ప్రస్తుతం అటవీ, దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న కొండా సురేఖ ప్రమోషన్ కోరుకున్నారట. తాను తెలంగాణకు హోంమంత్రి కావాలని ఆమె ఆశపడ్డట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రమోషన్ ఇచ్చి హోంమంత్రి పదవి కట్టబెట్టాలని కాంగ్రెస్ అధిష్టానం దగ్గర లాబీయింగ్ కూడా చేశారట కొండా సురేఖ.తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షితో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిసిన సందర్భంలో తన మనసులో మాట చెప్పి విజ్ఞప్తి చేశారని అంటున్నారు. అంతేకాదు తనకు హోంమంత్రి పదవి ఇవ్వాలని ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీరి కొండా సురేఖ లేఖ కూడా రాశారన్న చర్చ ఉన్న ఆమె..ఇప్పుడు గందరగోళంలో పడిపోయారని చర్చించుకుంటున్నారు

# కాంగ్రెస్‌కి అతివిశ్వాసం మితిమీరింది.. ఢిల్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ : ఆప్



హైదరాబాద్, అక్టోబరు 9, హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ ఇచ్చాయి. హస్తం పార్టీ అంచనాలను తలకిందలు చేస్తూ.. బీజేపీ హ్యాట్రిక్ విజయం నమోదు చేసింది. ఈ అనూహ్య ఫలితాలతో ఆ పార్టీలో అంతర్మథనం మొదలైంది. ఇక ఇదే సమయంలో కాంగ్రెస్ వైఖరిపై మిత్రపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో తన భాగస్వామ్య పక్షాలను హస్తం పార్టీ పట్టించుకోలేదని మండిపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి అతివిశ్వాసం మితిమీరిందని విమర్శిస్తున్నాయి.తాజా పరిణామాల నేపథ్యంలో త్వరలో దేశ రాజధాని ఢిల్లీలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ (ంంఖ) తెలిపింది. ఈ మేరకు ఆ పార్టీ అధికార ప్రతినిధి ప్రియాంకా కక్కర్ మాట్లాడుతూ.. తన భాగస్వామ్య పక్షాలను హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదని మండిపడ్డారు. వారికి అతివిశ్వాసం మితిమీరిపోయిందని, ఆ కారణంగానే ఓటమి చవిచూడాల్సి వచ్చిందన్నారు. లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ ఉత్తరప్రదేశ్, ఢిల్లీలో ఎక్కువ సీట్లు ఇచ్చినప్పటికీ హర్యానాలో ఆప్, సమాజ్ వాదీ పార్టీకి కాంగ్రెస్ తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని మండిపడ్డారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో ఆప్ పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ ఒంటరిగానే పోటీ చేస్తుందని తెలిపారు. అతివిశ్వాసంతో ఉన్న కాంగ్రెస్, అహంకార బీజేపీపై పోటీ చేసే సామర్థ్యం తమ పార్టీకి ఉందని ప్రియాంకా కక్కర్ అన్నారు.

## జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ముగ్గురు మహిళలు వీరే



శ్రీనగర్: జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో ముగ్గురు మహిళా అభ్యర్థులు మాత్రమే విజయం సాధించారు. మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు గాను 41 మంది మహిళలు ఎన్నికల్లో పోటీ చేశారు. అయితే కశ్మీర్ ప్రాంతం నుంచి నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ)కు చెందిన ఇద్దరు మహిళలు, జమ్ము ప్రాంతం నుంచి బీజేపీకి చెందిన ఒక మహిళా అభ్యర్థి మాత్రమే ఈసారి ఎన్నికల్లో గెలిచారు. జమ్ములోని కిష్త్వార్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన బీజేపీ అభ్యర్థిని షగుణ్ పరిహార్ 521 ఓట్ల తేడాతో విజయం సాధించారు. నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) అభ్యర్థి, మాజీ మంత్రి సజ్జాద్ అహ్మద్ కిచ్లూ నుంచి గట్టి పోటీ ఎదుర్కొన్నప్పటికీ ఆయనను ఓడించారు.కాగా, 29 ఏళ్ల షగుణ్ పరిహార్, ఎలక్ట్రికల్ పవర్ సిస్టమ్స్‌లో ఎంటెక్ డిగ్రీ పట్టా పొందారు. రిసెర్చ్ స్కాలర్ అయిన ఆమె పీహెచ్‌డీని కొనసాగిస్తున్నారు. బీజేపీ అభ్యర్థిగా ఆమెను నామినేట్ చేసే సమయానికి జమ్ముకశ్మీర్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షకు సిద్ధమవుతున్నారు. 2018లో షగుణ్ తండ్రి అజిత్ పరిహార్, ఆమె సోదరుడైన నాటి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి అనిల్ పరిహార్‌ను పంచాయితీ ఎన్నికలకు ముందు ఇంటి సమీపంలో ఉగ్రవాదులు కాల్చి చంపారు.మరోవైపు నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) సీనియర్ నాయకురాలు, ఆ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలైన షమీమా ఫిర్దౌస్, కశ్మీర్‌లోని హబ్బకాదల్ స్థానం నుంచి ఎన్నికల్లో పోటీ చేశారు. బీజేపీ అభ్యర్థి అశోక్ కుమార్ భట్‌పై 9,538 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2008, 2014 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా రెండు సార్లు ఆ స్థానం నుంచి ఆమె గెలుపొందారు.కాగా, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) సీనియర్ నాయకురాలు, మాజీ మంత్రి సకీనా ఇటూ, దక్షిణ కశ్మీర్ కుల్గాం జిల్లాలోని డీహెచ్ పోరా అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి ఎన్నికల్లో పోటీ చేశారు. పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (పీడీపీ) కి చెందిన గుల్జార్ అహ్మద్ దార్‌పై 17,449 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. గతంలో సాంఘిక సంక్షేమం, పరిపాలనా సంస్కరణలు, విద్య, పర్యాటకంతో పలు శాఖల మంత్రిగా సకీనా పనిచేశారు. 1996లో తొలిసారి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచినప్పుడు ఆమె వయస్సు 26 ఏళ్లు.

## బాసర సరస్వతీ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు
### అమ్మవారి జన్మనక్షత్రం కావడంతో పోటెత్తిన భక్తులు

నిర్మల్,అక్టోబర్9( ): బాసర సరస్వతీ దేవి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం మూల నక్షత్ర పర్వదిన వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారి జన్మ నక్షత్రం కావడంతో భక్తులు భారీగా తరలి వస్తున్నారు. తెల్లవారు జాము రెండు గంటల నుంచే దర్శనాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మండపాలు కిట కిట లాడుతున్నాయి. అమ్మవారి దర్శనానికి మూడు గంటల సమయం పడుతోంది. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దక్షిణ భారతదేశంలోని ఏకైక చదువుల తల్లి కొలువైన బాసర క్షేత్రంలో మూల నక్షత్రం పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. తమ పిల్లలకు అక్షరాభ్యాసాలు చరేయిస్తున్నారు. దీనికి సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మంగళవారం అర్ధరాత్రి మూల నక్షత్రం వస్తుందని, రెండు గంటల నుంచి ఆలయంలో అక్షరాభ్యాస పూజలను ప్రారంభించారు. తెల్లవారు జాము ఐదు గంటల నుంచి అమ్మవార్ల దర్శనానికి భక్తులు బారులు తీరారు.

# హర్యానాలో బీజేపీకి బిగ్ బూస్ట్.. సావిత్రి జిందాల్ సహా వారంతా కమలం పార్టీవైపే



హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ హ్యాట్రిక్ విజయం నమోదు చేసిన విషయం తెలిసిందే. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందలు చేస్తూ మంగళవారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో జయకేతం ఎగురవేసింది. 90 అసెంబ్లీ స్థానాలకు గానూ 48 చోట్ల కమలం పార్టీ విజయం సాధించగా.. కాంగ్రెస్ కేవలం 37 సీట్లకే పరిమితమైంది. దీంతో హర్యానాలో కమలం పార్టీ ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టబోతోంది.ఈ నేపథ్యంలోనే తాజా ఎన్నికల్లో గెలిచిన స్వతంత్ర అభ్యర్థులు బీజేపీకి మద్దతు ప్రకటించారు. భారత్‌లోనే సంపన్న మహిళ, జిందాల్ గ్రూప్ చైర్‌పర్సన్, హర్యానా మాజీ మంత్రి సావిత్రి జిందాల్ సహా ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు తాజా ఎన్నికల్లో గెలుపొందిన విషయం తెలిసిందే. అందులో ఇద్దరు ఇప్పటికే బీజేపీకి మద్దతు ప్రకటించారు. ఈ మేరకు దేవేందర్ కద్యాన్, రాజేశ్ జూన్‌లు ఇవాళ బీజేపీ అధినాయకత్వంతో భేటీ అయ్యారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ నివాసంలో ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ మోహన్ లాల్ బడోలీ సమక్షంలో వీరిద్దరూ కమలం పార్టీతో చేతులు కలిపారు. బీజేపీ రెబల్‌గా బరిలోకి దిగిన కద్యాన్.. గనౌర్ అసెంబ్లీ స్థానం నుంచి విజయం సాధించగా.. రాజేశ్ బహదూర్‌ఘర్‌లో జేపీపీ అభ్యర్థిని ఓడించారు. ఇప్పుడు వీరిద్దరూ కమలం పార్టీతో చేతులు కలిపారు.ఇక భారతదేశంలోని అత్యంత ధనిక మహిళ అయిన సావిత్రి జిందాల్ ఈ ఏడాది మార్చిలో కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. అయితే, పార్టీ అధిష్ఠానం ఆమెకు టికెట్ కేటాయించలేదు. దీంతో సావిత్రి జిందాల్ హిసార్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. ఇప్పుడు ఆమె కూడా బీజేపీకే మద్దతు ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.కాగా, సావిత్రి జిందాల్ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. ఆమె 2005 జిందాల్ హిసార్ నియోజకవర్గం నుంచి హర్యానా విధానసభకు ఎన్నికయ్యారు. అంతకు ముందు ఆమె భర్త ఓం ప్రకాశ్ జిందాల్ చాలాకాలం పాటు హిసార్‌కు ప్రాతినిధ్యం వహించారు. 2009లో జరిగిన ఎన్నికల్లో గెలుపొందారు. 29 అక్టోబర్ 2013న హర్యానా ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా నియామకమయ్యారు. గత ప్రభుత్వంలో రెవెన్యూ, విపత్తు నిర్వహణ, గృహనిర్మాణం శాఖ బాధ్యతలు నిర్వర్తించారు. 2014 హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో హిసార్ నుంచి ఓడిపోయారు.భారతదేశంలోని అత్యంత సంపన్న మహిళల జాబితాలో సావిత్రి జిందాల్ పేరు అగ్రస్థానంలో ఉంది. ఆమె వయస్సు 84 సంవత్సరాలు. జిందాల్ గ్రూప్ భారీ వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం.. మార్చి 28, 2024 నాటికి, సావిత్రి జిందాల్ నికర విలువ 29.6 బిలియన్ డాలర్లు. లక్షల కోట్లు. ప్రపంచ బిలియనీర్ల జాబితాలో సావిత్రి జిందాల్ 56వ స్థానంలో ఉన్నారు.

## ఈ పంట నమోదుతో పాటు ఈకేవైసీ తప్పనిసరి :జిల్లా కలెక్టర్ జి రాజకుమారి



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 09-రైతులందరూ ఈపంట నమోదుతో పాటు ఈకే వైసీ కూడా సకాలంలో చేయించు కోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి సూచిం చారు. నంద్యాల మండలం కానాల గ్రామంలో బుధవారం ఇ పంట సూపర్ చెక్ లో భాగంగా ఆమె పాల్గొన్నారు. రైతులతో మాట్లా డారు. వివరాలను పరిశీలించి సరిగ్గా నమోదు అయిందా.. లేదా అని సరి చూసుకోవాలన్నారు . కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వేసిన ప్రతి పంటను ఇ పంటలో పొందుపరచాలని, వాస్తవ సాగుదారుడు వివరాలను మాత్రమే ఇ పంటలో నమోదు చేయాలని, ఇ పంట లో పొందుపరిచిన రైతులందరికీ ఇ కే వై సి చేయించాలని ఈ రోజు చివరి రోజు కావున 100 శాతం ఇ కే వై సి పూర్తి చేయాలని రెవిన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు కూడా వారు వేసిన పంటను ఇ పంటలో నమోదు చేయించుకోవాలని, ఇ పంట లో నమోదు చేయించుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు అందుతుంది. పంట నష్ట పరిహారం, పంటల బీమా, మద్దతు ధరతో పంటల కొనుగోలు అందుతాయని తెలుయజేశారు. ఈ కార్యక్రమములో ఎడీఏ. డి.రాజశేఖర్, మండల వ్యవసాయ అధికారి ఇ. ప్రసాద రావు, కానాల వీఆర్వోలు. వీఏఏలు. రైతులు పాల్గొన్నారు.

## సరస్వతి మాతగా దర్శనమిచ్చిన శ్రీ పార్వతి దేవి...




విభారెన్యూస్ అక్టోబర్ 09 ఎమ్మిగనూరు..దసరా నవరాత్రులు పురస్కరించుకొనిస్థానికశ్రీనీలకంటేశ్వర స్వామి దేవాలయంలో ఏడవ రోజు అయిన బుధవారం రోజు మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతి దేవి అలంకరణలో పార్వతి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని వారి కృపకు పాత్రులు అయినారు..

## సరస్వతి అలంకరణలో సుంకులమ్మ దేవి..



విభారె న్యూస్ అక్టోబర్ 09 ఎమ్మిగనూరు. .నవరాత్రుల్లో భాగంగా బుధవారం మూలా నక్షత్రం పురస్కరించుకొని శ్రీ సరస్వతి దేవి అలంకరణలో సుంకులమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులైనారు.

# బన్ని ఉత్సవం ప్రశాంతంగా జరుపుకోవాలి...

### - జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్.



విభారె న్యూస్ అక్టోబర్ 09 కర్నూలు జిల్లా ప్రతినిధి.. దేవరగట్టు పరిసర గ్రామాల్లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాం. అక్రమ మద్యం, నాటుసారా కట్టడికి గట్టి చర్యలు చేపట్టాం. 4 చెక్ పోస్టులు ఏర్పాటు చేశాం .ఘర్షణలకు పాల్పడే వారిని ,అక్రమ మద్యం రవాణా చేసే వారిని గుర్తించి 148 మంది పై బైండోవర్ లు నమోదు చేశాం. 100 నైట్ విషన్ సిసి కెమెరాలు,700 ఎల్ ఇ డి లైట్లు,5 డ్రోన్ కెమెరాలు, వీడియో కెమెరాల నిఘాలో బన్ని ఉత్సవం. బన్ని ఉత్సవానికి 800 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత. బన్ని ఉత్సవాన్ని తిలకించడానికి వచ్చే చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. సంప్రదాయాన్ని గౌరవిస్తాం. పోలీసు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠినచర్యలు. దసరా పండుగను పురస్కరించుకొని అక్టోబర్ 12 (శనివారం) వ తేది రాత్రి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా జరిగే దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టిందని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ బుధవారం తెలిపారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బన్ని ఉత్సవానికి 800 మంది పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ఇందులో 7 మంది డిఎస్పీలు,42 మంది సిఐలు,54 మంది ఎస్సైలు,112 మంది ఎఎస్సైలు మరియు హెడ్ కానిస్టేబుళ్ళు,362 మంది కానిస్టేబుళ్ళు,50 మంది స్పెషల్ పార్టీ పోలీసులు,3 పట్లూన్ల ఎఆర్ పోలీసులు,95 మంది హోంగార్డులు బన్ని ఉత్సవం బందోబస్తు విధులలో పాల్గొంటారని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి నిఘా ఏర్పాటు చేసిందన్నారు. బన్ని ఉత్సవంలో ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి, అల్లర్లు,నిప్పులు విసరడం వంటివి చేస్తే అలాంటి వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాము. బన్ని ఉత్సవంలో మద్యం సేవించి రింగులు గల కర్రలతో ఉత్సవంలో పాల్గొనడం వల్ల తలలకు గాయాలు కావడం వంటి దుష్పరిమాణాలపై దేవరగట్టు చుట్టు ప్రక్కల నెరణికి,కొత్తపేట,అరికెర, ఎల్లార్తి,గ్రామాలలో పోలీసు మరియు రెవిన్యూ శాఖల సమన్వయంతో ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాము. దేవరగట్టు పరిసర గ్రామాల్లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహిస్తున్నాము. ముందు జాగ్రత్తల చర్యల్లో భాగంగా ఇంతకు మునుపు ఘర్షణల్లో పాల్పడ్డ వారిని, అక్రమ మద్యం రవాణా చేసే వారిని గుర్తించి 148 మందిని బైండోవర్ చేసి అదుపులోకి తీసుకున్నాం. దేవరగట్టు చేరుకునే పరిసర గ్రామాల్లోనూ, ప్రధాన రహదారుల్లోనే కాక చిన్న చిన్న దారుల్లోనూ బందోబస్తు,చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నాము. ఉత్సవంలో ఎలాంటి రక్త గాయాలు కాకుండా పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. బన్ని ఉత్సవంలో ఫైర్ సిబ్బంది,వైద్యసిబ్బంది, అంబులెన్స్ సర్వీసులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నాం. బన్ని ఉత్సవం ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని,భక్తుల్లో మార్పు రావాలని,ఈ కర్రల సమరానికి స్వస్తి పలకాలని దేవరగట్టు పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.

# సరస్వతి దేవి అలంకారంలో కాళికామాత





విభారె న్యూస్ అక్టోబర్ 09 ఆళ్ళగడ్డ మా ప్రతినిధి :- పట్టణంలోని కాళికామాత అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కాళికామాత ఆలయ కమిటీ అధ్యక్షులు దురుగడ్డ రవీంద్రాచారి ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా ఏడవ రోజైన బుధవారం సరస్వతి దేవి అలంకారంలో ఉన్న కాళికామాతకు శిల్పిరత్న దురుగడ్డ రామకృష్ణమాచార్యుల తనయులు దురుగడ్డ జగదీశ్వర చారి పద్మావతి దంపతులు, దురుగడ్డ బాలమురళి ఆచారి పుష్పావతి దంపతులు, అలాగే కోటేశ్వరరావు విజయలక్ష్మి దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. సరస్వతీ దేవి అలంకారంలో ఉన్న కాళికామాతను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లెల గ్రూప్ అధినేత సామాజిక వేత్త డా మల్లెలల్ఫ్రెడ్ రాజు సునీలమ్మకు ఆత్మీయ సన్మాన సభ...



విభారె న్యూస్ ఎమ్మిగనూరు అక్టోబర్ 9..మల్లెల గ్రూప్స్ అధినేత సామాజికవేత్త డాక్టర్ మల్లెలల్ఫ్రెడ్ రాజు, సునీలమ్మ దంపతులకు ఘనంగా సన్మానించారు. బుధవారం కుర్నీ ఫంక్షన్ హాల్ నందు పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు ప్రతిభ భారతి సామాజిక సేవకుడు మార్కెట్ యార్డ్ సూపర్వైజర్ యు రాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు మాన్యవర్ కాన్సిరాం వర్ధంతి మల్లెల సునీలమ్మ పుట్టినరోజు వేడుకలు స్థలం దాత యు రాము పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ అమ్మ నాన్న వృద్ధాశ్రం కొరకు భూమి పూజ కార్యక్రమం సన్మానం చేయడం జరిగింది. డామల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు గత 20 సంవత్సరాలు నుండి తను చేసిన అనేక సామాజిక సేవ కార్యక్రమాలు అనాథలు దిక్కులేని వారు వికలాంగులకు పేదలకు విద్యా వైద్యం ఉపాధి చూపుతూ విజయవాడ వరద బాధితులకు నిరాశ్రయులైన వారికి పదిలక్షల విలువగల నిత్యావసర సరుకులు అందజేసి నిన్ను వలే నీ పొరుగు వారిని ప్రేమించు అన్న మాటకు తను చేసిన సేవలు ద్వారా తనకు మంచి పేరు కంటే ఆత్మకు సంతృప్తినిచ్చాయని తెలిపారు. జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య టిడిపి నాయకులు కదిరి కోట ఆదెన్న రిటైర్డ్ టీచర్ ఏపీ ఈరన్న ఆంధ్రజ్యోతి విలేఖరి జయరాజు ఐవైఎం టౌన్ ప్రెసిడెంట్ ముల్లా ఇస్మాయిల్ మాట్లాడుతూ డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు ను ఆర్థిక ఇబ్బందులవలన సహాయము అడిగితే లేదన్నమాటకు అర్థం తెలియదని తనసేవలు కారణంగా ఎంతో మంది స్థిరపడి మంచి స్థాయిలో ఉన్నారని కొనియాడారు బీద విధవరాన్లకు వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారన్నారు. డా"మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు సునీలమ్మ అనాధ పిల్లల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు పి ఏ ఈ ఎస్ కమిటీ సభ్యులు యు రాము మార్కెట్ యార్డ్ సూపర్వైజర్ ప్రసాద్ మనోహార్ నరసన్న జనసేన పార్టీ నాయకులు రామకృష్ణ లక్ష్మన్న నాగరాజు యువరాజు సల్మాన్ రవి ప్రతిభ భారతి శాలువా కప్పి పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహేష్ రంగస్వామి దుబ్బన్న జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నందవరం మండల నాయకులు పాల్గొన్నారు.




### సరస్వతి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ గాయత్రి దేవి..

విభారె న్యూస్ అక్టోబర్ 09 ఎమ్మిగనూరు...గీతానగర్లో వెలసిన శ్రీ గాయత్రీ దేవాలయం లో శరన్నవరాత్రి సందర్భంగా 7వ రోజైన బుధవారం సరస్వతి దేవి అలంకరణలో గాయత్రి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు తండోపతండాలుగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులైనారు.

## ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికైన డాక్టర్.మండి అన్వర్ హుస్సేన్



విభారే న్యూస్ కర్నూలు, ప్రతినిధి అక్టోబర్ 9 : కర్నూలు ఉస్మానియా కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్. మండి అన్వర్ హుస్సేన్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా అవార్డుకు ఎంపికయ్యారని ఎస్ పి ఎల్ టి ఓ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు, అధ్యక్షులు డాక్టర్. పి. నాగయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. అక్టోబర్ 15న ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా దక్షిణ భారతదేశంలో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులు, అధ్యాపకులను జాతీయ అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈనెల 20 తేది గుంటూరులో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ఎంపికైన వారికి అవార్డు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్. మండి అన్వర్ హుస్సేన్ అధ్యాపకులుగా 29 సంవత్సరాల అనుభవంతో పాటు వివిధ స్థాయిలలో ఎన్ఎస్ఎస్, ఎన్సిసి అధికారిగా సామాజిక సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనడంతో పాటు సాహిత్య రంగంలో నాలుగు పుస్తకాలను, 29 పరిశోధనా పత్రాలను ప్రచురించారని, 10 జాతీయ, అంతర్జాతీయ సదస్సులను నిర్వహించరాని, 2019 లో రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు తో రాష్ట్రస్థాయిలో అనేక పురస్కారాలను అందుకున్నారని ప్రకటనలో తెలిపారు.

## పారిశుధ్య నిర్వహణపై తనిఖీలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 09--పారిశుధ్య నిర్వహణపై తనిఖీలు నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి . బుధవారం పట్టణంలో పలు కాలనీల్లో తనిఖీలు చేశారు. అక్కడ జరుగుతున్న శానిటేషన్ పనులను డ్రైనేజీ పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలిచ్చారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాలువల్లో వ్యర్థాలు చెత్త చెదారం వేయడం వల్ల మురికికాలువలునిండిపోతున్నాయనిఆయన అన్నారు. ప్రజలుచెత్తచెదారంకాల్వల్లోవేయడం మానుకోవా లని సూచించారు. మున్సిపల్ నీటిని పరిశీలించారుశానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. మురళీధర్ . సచివాలయ సిబ్బంది. మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## ఇంద్ర కీలాద్రిపై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 09-విజయవాడ ఇంద్రకీలాద్రిపై బుధవారం జగన్మాత దుర్గమ్మను దర్శించుకున్న రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి. అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం పర్వదినాన సరస్వతి దేవి అలంకరణలో దుర్గమ్మను కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి. మంత్రికి శాస్త్రోక్తంగా స్వాగతం పలికిన ఆలయ అధికారులు, వేద పండితులు. దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందించిన వేద పండితులు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190